క్లుప్తంగా

మంత్రి రజనీని కలిసిన డాక్టర్ బత్తుల



మంత్రి రజనీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ: రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి విడదల రజనీని మంగళగిరిలోని ఆమె క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమించిన తర్వాత మొదటిసారి మంత్రి రజనీని కలిసి ఆరోగ్యశ్రీ పథకంపై నిర్వహించిన సమీక్షలో కూడా పాల్గొన్నట్లు బత్తుల వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల బలోపేతానికి, ప్రతిపేదవానికి మెరుగైన వైద్యం అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన వివరించారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1.48 లక్షలు

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,48,606 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి దర్శనం టికెట్ల అమ్మకం ద్వారా రూ.55,990, స్వామి లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.21,240, స్వామి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాల ద్వారా రూ.55,376, ఇతర విరాళాలు రూ 16,000 వచ్చినట్లు చెప్పారు. ఇందులో శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం, రామస్వామిపల్లి గ్రామానికి చెందిన యర్రంరెడ్డి సుబ్బరామిరెడ్డి, ప్రశాంతి దంపతులు రూ.30,348 విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

గుడ్లూరు: బ్యాంకుల ద్వారా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను ప్రతి నెల సకాలంలో సక్రమంగా చెల్లించేలా గ్రామైక్య సంఘాల అధ్యక్షులు కృషి చేయాలని ఏపీఎం అశోక్ అన్నారు. స్థానిక స్త్రీ నిధి కార్యాలయంలో గ్రామైక్య మహిళా సంఘాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళలు తీసుకున్న అన్ని రకాల రుణ వసూళ్లు సక్రమంగా చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి నెలా పొదుపు సంఘాల మహిళల సమావేశం నిర్వహించి, అవసరమైన వారికి రుణాలు అందచేయాలన్నారు. మహిళలు జీవనోపాధులు మెరుగు పడటానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీలు, మండల మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ డ్రైవర్‌కు రూ.10 వేల జరిమానా

జరుగుమల్లి (సింగరాయకొండ): రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని డ్రైవర్‌కు రూ.10 వేల జరిమానా విధించినట్లు సెబ్ ఎస్సై దయాకర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. జరుగుమల్లి మండల పరిధిలో పాలేరు నుంచి సోమవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో రామనాథపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ డి.నరేంద్ర ఇసుక తరలిస్తుండగా నందనవనం గ్రామం వద్ద తన సిబ్బందితో దాడిచేసి ఎస్సై పట్టుకున్నారు. మొదటి తప్పు కింద అతనికి రూ.10 వేల జరిమానా విధించి ఇసుకతో సహా ట్రాక్టర్‌ను వదిలేశామని సెబ్ ఎస్సై దయాకర్ వివరించారు.

కొండపిలో 271 పొగాకు బేళ్ల కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలం కేంద్రం అధికారి ఎస్.రామారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పొగాకు వేలంలో రైతులు 271 బేళ్లను అమ్ముకున్నారు. వేలం కేంద్రం పరిధిలోని జువ్విగుంట క్లస్టర్ నుంచి పొగాకు రైతులు 315 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. వాటిలో 44 బేళ్లను వివిధ కారణాలతో వ్యాపారులు తిరస్కరించారు. కేజీ అత్యధిక ధర రూ.200 పలకగా, అత్యల్ప ధర రూ.195 పలికింది. కేజీ సరాసరి ధర రూ.197.54 దక్కింది.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం



మద్యం బాటిళ్లతో సెబ్ అధికారులు

సింగరాయకొండ: స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఏ బ్రహ్మయ్యను సోమవారం ఉదయం సెబ్ ఎస్సై దయాకర్ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతన్ని కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి



ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న సోషల్ మీడియా కన్వీనర్లు

కనిగిరి రూరల్: నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన సోషల్ మీడియా కన్వీనర్లు సోమవారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఎమ్మెల్యే, టీటీడీపాలక మండలిసభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, కో కన్వీనర్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగ నాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని ప్రచార సాధనల ద్వారా ప్రజలకు దరి చేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం అమలు సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా హిత పథకాలు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాతరెడ్డి, గంగ రాజుయాదవ్, మర్రి రాజు, దేవకి రాజేష్, బండారు తిరుపతిరావు, కో కన్వీనర్లు, కనిగిరి పట్టణ, ఆరు మండలాల సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే బుర్రా



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కుందురు తిరుపతిరెడ్డి

కనిగిరి రూరల్: స్థానిక కేటీఆర్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు. ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విఘ్నేశ్వర పూజ, యాగశాల ప్రవేశము, షోడశ స్థంభ పూజ, వాస్తు, యోగినీ క్షేత్ర పాల ఆరాధనలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ విద్యా సంస్థల అధినేత, ఆలయ ధర్మకర్త కుందురు తిరుపతిరెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, అఖిల భారత వాసవీ సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకివెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను నాయుడు, సాయిబాబా దేవస్థాన అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండండి



చెరువును సందర్శించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న పోలీసులు

కందుకూరు: పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ర్యాగింగ్, డ్రగ్స్, ఇతర దురలవాట్లపై పోలీసులు యువతకు అవగాహన కల్పించారు. విద్యాసంస్థలను, నిర్మానుష ప్రాంతాలు, చెరువులను పరిశీలించి జాగ్రత్తలు సూచించారు. అసాంఘిక కార్యక్రమాల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, మహిళల భద్రతకు పెద్దపీట వేస్తుందని వివరించారు. అలాగే ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే వెంటనే దిశయాప్ ద్వారా పోలీసులను సంప్రదించవచ్చన్నారు. విద్యాసంస్థల్లో జరిగే ర్యాగింగ్, టీచింగ్ వంటి వ్యవహారాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చిన్న వయస్సుల్లో ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. అలాగే విద్యా సంస్థల్లో పోలీస్ అధికారుల నంబర్లు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంప్రదించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. డీఎస్పీ కండే శ్రీనివాసులు, సీఐ వెంకట్రావ్, శివనాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు



మొక్కలు నాటుతున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

కందుకూరు: వైఎస్సార్ ఉద్యాన కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు దత్తత గ్రామమైన పలుకూరులో సోమవారం మొక్కలు నాటారు. గ్రామ సచివాలయం, ఉన్నత పాఠశాల, హోమియో వైద్యశాల తదితర ప్రదేశాల్లో రావి, చింత, నెమలినారు, నేరేడు వంటి మొక్కలను నాటాడు. వారం రోజుల పాటు జరిగే ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయపద్మ తెలిపారు. మొక్కల ఆవశ్యకతను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీను, హెచ్ఎం జాన్, పంచాయతీ కార్యదర్శి విజయకుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ వై యోహాన్ పాల్గొన్నారు.

గృహ సారథులకు ప్రభుత్వం అండ

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం నిర్వహిస్తున్న అశోక్‌బాబు

టంగుటూరు: గృహ సారథులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. టంగుటూరు బుచ్చిరాజుపాలెంలోని దుగ్గిరాల గృహసారథి నివాసంలో సోమవారం కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా నియమితులైన గృహసారథిని వారి క్లస్టర్లలోని ప్రజలకు పరిచయం చేసి వారి సమస్యలు ఎలా పరిష్కరించాలో సలహాలు, సూచనలు చేశారు. ప్రజలు, పార్టీకి సేవ చేసే విధంగా గృహ సారథులు కార్యాచరణ చేసుకుని ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, బీనీడి ఉదయకుమార్, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు సూదనగుంట వెంకటస్వామి, ఆర్యవైశ్య నాయకులు పేరూరి కమలాకర్, తన్నీరు చిన్నవీరనారాయణ, దాసరి సుబ్బారావు, దుగ్గిరాల పేర్రాజు, బొడ్డు రవీంద్ర, చక్కా రాజేశ్వరరావు, ఎంపీటీసీలు ప్రభుదాసు, బొడ్డు వాసంతి, కె.శ్రీనివాసరావు, కొమ్ము కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గృహ సారథులు రథ సారథులు



మాట్లాడుతున్న ముప్పవరపు కిషోర్

వలేటివారిపాలెం: సచివాలయ గృహ సారథులుగా నియమించిన వారంతా భవిష్యత్‌లో పార్టీకి రథ సారథులుగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేయాలని జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని శాఖవరంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సర్పంచ్ గడ్డం మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని వివరించాలన్నారు. అర్హులకు ఎవరికైనా పథకాలు రాకుంటే వెంటనే అందేలా చూడాల్సిన బాధ్యత కూడా మీపై ఉందన్నారు. వల్లమూడి నరసయ్య, ఇంటూరి హరిబాబు, వల్లమూడి రమేష్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేర్చాల్సిన బాధ్యతలో గృహ సారథులు క్రియాశీలకంగా వ్యవహరించాలని పట్టణ జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ పేర్కొన్నారు. పట్టణంలోని ఐఎస్ఆర్ నగర్‌లో సచివాలయం కన్వీనర్లకు, గృహ సారథులకు అవగాహన కార్యక్రమం జనార్దనస్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం అధ్యక్షతన నిర్వహించారు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, రాష్ట్ర యువజన విభాగం సభ్యుడు గణేశం గంగిరెడ్డి, పాశం కొండయ్య, గేరా మనోహర్, జాజుల రజనీ, నగళ్ల నారయ్య, చనమాల కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, కన్వీనర్లు బక్కమంతల అశోక్, జాజుల శ్రీలక్ష్మి, గృహసారథులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని యువకుడు మృతి



మృతిచెందిన యువకుడు

టంగుటూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న గుర్తు తెలియని యువకుడు సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. ఈ నెల 24వ తేదీ జాతీయ రహదారిపై ప్రియాంక వే బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని సుమారు 25 సంవత్సరాల యువకుడు సైకిల్‌పై రోడ్డు దాటుతుండగా, నెల్లూరు వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన యువకుడిని 108లో ఒంగోలు జీజీహెచ్‌కి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు, మృతుడు 5.5 అడుగుల ఎత్తు, చామన చాయ రంగు, నీలి రంగు ప్యాంటు, కాఫీ రంగు బెల్టు ధరించి ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి

- డీఆర్‌డీఏ పీడీ బాబూరావు



వీవోఏలకు అవగాహన కల్పిస్తున్న పీడీ బాబూరావు

పొన్నలూరు: గ్రామాల్లోని డ్వాక్రా సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని డీఆర్‌డీఏ పీడీ బాబూరావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సోమవారం వీవోఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఈ ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా మహిళలకు మంజూరు చేసిన బ్యాంక్, స్త్రీనిధి, ఎస్సీ సబ్ ప్లాన్, సీఐఎఫ్ రుణాలు వందశాతం వసూలయ్యే విధంగా చూడాలన్నారు. ప్రధానంగా డ్వాకా మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ, జగనన్న తోడు, హౌసింగ్ రుణాలు వంటి పథకాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం సుబ్బారావు, ఏపీఎం సురేష్, యూబీఐ మేనేజర్ పాపారాయుడు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

వైభవంగా సరస్వతిదేవికి పుష్పయాగం



పూలమాలలతో అలంకరించిన అమ్మవారు

కందుకూరు అర్బన్: పట్టణంలోని వెంకటనారాయణ బజారులో ఉన్న కోదండ రామాలయంలో సరస్వతిదేవి అమ్మవారికి పుష్పయాగం కన్నులపండువగా నిర్వహించారు. అమ్మవారి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషకం, మూలమంత్ర హోమం నీలిశెట్టి వెంకట సుబ్బారావు దంపతులు నిర్వహించారు. సరస్వతి అమ్మవారికి వేద పండితుల మంత్రాలతో పుష్ప యాగం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గజమాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను, గుర్రం సింగయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చేతిపంపులకు మరమ్మతులు చేయాలి

వలేటివారిపాలెం: చేతి పంపులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్ అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని చేతి పంపులకు మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గ్రామ పంచాయతీల్లో పనులు చేపట్టకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూకవరం సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అధ్వర్యంలో చేతిపంపు మరమ్మతులు చేయించారు.

జెడ్పీ స్థలంలో నిర్మించిన గృహాల పరిశీలన



గృహ నిర్మాణదారులతో మాట్లాడుతున్న అధికారులు

పొన్నలూరు: పొన్నలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 264, 265, 266 సర్వే నంబర్లలో గల జెడ్పీ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన గృహాలను కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాలు మేరకు సోమవారం అధికారుల బృందం పరిశీలించింది. స్థానిక ఈవోఆర్డీ నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం.. జెడ్పీ స్థలంలో నిర్మించిన గృహాలను సందర్శించి సంబంధిత హక్కు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ నాగేశ్వరరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు జెడ్పీ స్థలం ఆక్రమణ, నిర్మించిన గృహాలు, వారి హక్కు పత్రాలను పరిశీలించామన్నారు. తమ బృందం పరిశీలించిన అంశాలను తగు చర్యల నిమిత్తం నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ముఖ ద్వారానికి భూమిపూజ



భూమి పూజలో ఇస్కాన్ ప్రతినిధి గుత్తి శ్రీధర్

కనిగిరి రూరల్: పట్టణంలోని గార్లపేట రోడ్డులో హిందూ శ్మశాన వాటిక ముఖద్వారం నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధి గుత్తి శ్రీధర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. స్వర్గధామం అభివృద్ధికి రూ.10లక్షలు ప్రకటించిన ఇస్కాన్ ప్రతినిధి గుత్తి శ్రీధర్‌ను కమిటీ నాయకులు అభినందించారు. వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఉపాధ్యక్షుడు బోయిళ్ల తిరుపతిరెడ్డి స్వర్గధామం అభివృద్ధికి రూ.50 వేలు విరాళంగా అందచేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, సోమిశెట్టి శ్రీనివాసులు, సిరుప వెంకట గోవర్ధన్ రెడ్డి, కోమటిగుంట్ల బాబురావు, సాయిరాం, వాగిచర్ల వెంకటేశ్వర్లు, దోసపాటి మహేశ్వరరెడ్డి మణికంఠ స్వామి పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం

కనిగిరి రూరల్: నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ సీపీ నాయకుల, ప్రజాప్రతినిధుల, కార్యకర్తల సమావేశం 28న మంగళవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరిలో జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్లు భూమన కరుణాకర్‌రెడ్డి, బీదా మస్తాన్‌రావు, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి హాజరవుతారన్నారు. మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ డైరక్టర్లు, జేసీఎస్ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, పార్టీ అన్ని విభాగాల నాయకులు, అందరూ హాజరు కావాలని కోరారు.

కేజీబీవీలు పేద విద్యార్థులకు వరం



విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ, నేతలు

పామూరు: కస్తూర్బా విద్యాలయాలు పేద విద్యార్థులకు వరం లాంటివని, విద్యార్థులు లక్ష్యసాధన దిశగా చదివి నూరుశాతం ఫలితాలు సాధించాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంఈఓ రవీంద్ర్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాల 15వ వార్షికోత్సవం, కళాశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం రాత్రి ఎస్ఓ మండ్లా శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని తద్వారా భవిష్యత్ బంగారు బాటగా ఉంటుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని, ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపైనా దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలకు కూడా ప్రొత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం పదో తరగతిలో ప్రతిభకనబరిచిన విద్యార్థినులను మెమెంటోతో అభినందించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో యాదాల వెంకట సాయికిరణ్, కో ఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, జీజేసీ ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య, డాక్టర్ గద్దే ఏడుకొండలు, జొన్నలగడ్డ గోవిందయ్య, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, తూరెడ్డి వెంకటేశ్వర్లు, ఎం మునలయ్య, షేక్.నాయబ్‌రసూల్, పి.సిద్దయ్య, శ్రీరాం శ్రీను, ఏఓ వాణి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్సీ ఓట్ల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సోమవారం పామూరులో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పట్టభద్రులతో కలిసి వైఎస్సార్‌సీపీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థిగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయుల అభ్యర్థిగా పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో కోఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్‌చాంద్‌బాషా, గడ్డం నారాయణరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లింగసముద్రం: ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న పట్టభద్రులు శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాల కోరారు. కార్యక్రమంలో సచివాలయాల కోఆర్డినేటర్ వరికూటి క్రిష్టారెడ్డి, సర్పంచ్ పులి పెదరాఘవులు, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, నాయకులు కేశంరెడ్డి క్రిష్టారెడ్డి, చీమల శ్రీను, బత్తిన మధు, గొర్రెపాటి చినచెంచు రామయ్య, కల్లగుంట వీరప్రసాద్, రాచగర్ల మాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లగండ్ల, గాయంవారిపల్లి గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. డాక్టర్ సందీప్, వైద్య సిబ్బంది, 104 వాహన వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

32 మందికి ఉచిత వైద్య పరీక్షలు

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ కార్యక్రమంలో 32 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ప్రభుత్వ వైద్యాధికారి ఉజ్వల తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు దీర్ఘకాలిక రోగులను పరిశీలించి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ఉజ్వల మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం ద్వారా నెలకు రెండు సార్లు పంచాయతీ కార్యాలయం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌ఆలీ, శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పీ తేజస్విని, ఏఎన్ఎం రాధిక, జి.శ్వేత, శ్రీకాంత్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పొన్నలూరు: మండలంలోని విప్పగుంట జెడ్పీ పాఠశాలలో సోమవారం ఎంపీపీ కొండాబత్తి మాధవరావు, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా విద్యార్థులకు గతంలో కంటే మిన్నగా రాగిజావ, కోడిగుడ్లు, చిక్కీలు వంటి పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో రాజీపడకుండా రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, దావులూరి మాల్యాద్రి పాల్గొన్నారు.